01ATP20F_01ATP20F.qxd 20-11-2023 PM 11:04 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 21 నవంబర్ 2023 పేజీలు: 04

రాష్ట్రపతి, గవర్నర్ పర్యటనల ఏర్పాట్లు
సమీక్షించిన డిఐజిలు, కలెక్టర్, ఎస్పి

-సత్యసాయి జయంతికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

ఏయిర్‌పోర్టు, ప్రశాంతి నిలయంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న డిఐజిలు, కలెక్టర్, ఎస్పి, ట్రస్ట్ సభ్యులు, ఇతర ఉన్నతాధికారులు

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:

భగవాన్ సత్యసాయి బాబా 98వ జయంతిని పురస్కరించుకొని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ల పర్యటనల నేపథ్యంలో సోమవారం డిఐజిలు ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, రవిప్రకాష్, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డిలు భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ మేరకు శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్, ఏయిర్‌పోర్టు, రెవెన్యూ అధికారులతో సోమవారం శ్రీసత్యసాయి విమానాశ్రయం నందు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రశాంతి నిలయం, సత్యసాయి విమానాశ్రయంలో రాష్ట్రపతి దిగే ప్రాంతంలో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, అక్కడి నుండి రాష్ట్రపతి మార్గం గుండా ప్రశాంతి నిలయంకు చేరుకొని ఉండడంతో రోడ్డుకు ఇరువైపులా భారీ గేట్లు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం సాయికుల్వంత్ హాలు, శ్రీనివాస గెస్ట్‌హౌస్, సాయిహీరా కన్వెన్షన్ హాలులో ట్రస్ట్ సభ్యులతో కలసి రాష్ట్రపతి సభావేదిక వద్ద ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టాలి తదితర విషయాలను చర్చించారు.జయంతి వేడుకలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ఎక్కడెక్కడ ఎలాంటి బందోబ్తు చర్యలు తీసుకోవాలన్న విషయాలపై చర్చించారు. వేడుకల నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తు ఏర్పాట్లు, భద్రతా ఏర్పాట్లపై గత అనుభావాలను దృష్టిలో ఉంచుకొని జయంతి వేడుకలు విజయవంతం చేసేందుకు ఇప్పటి నుండి ప్రణాళిక బద్ధంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా వేలాదిగా దేశవిదేశీ భక్తులు పుట్టవర్తికి విచ్చేస్తుండడంతో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా 2 వేల మంది పోలీసులకు

సమావేశంలో మాట్లాడుతున్న డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి

భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. అలాగే ట్రాఫిక్, పార్కింగ్ సమస్య తలెత్తకుండా నియంత్రణ చర్యలు ఏవిధంగా చేపట్టాలోతెలిపారు. గణేష్ గేట్, గోపురం, వెస్ట్ గేట్, శాంతిభవన్, సాయికుల్వంత్, భోజన సముదాయాల శిబిరాలు, ప్రశాంతి నిలయం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. వివిఐపిల ప్రోటోకాల్, ప్రముఖులు వచ్చే ప్రధాన రహదారి కాన్వాయ్ రూటును, అనంతరం పట్టణంలో ఎక్కడెక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయి, వాటిని ఎలా అధిగమించాలి తదితర విషయాలపై పోలీసు అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన పోలీసు అధికారులు, భద్రతా సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, జిల్లా యంత్రాంగం పాల్గొన్నారు.

ప్రతి అర్జీని నాణ్యతగా పరిష్కరించాలి

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 20 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్ఓ గాయత్రిదేవి, ఆర్డీఓ గ్రంధి శ్రీనివాస్, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డిప్యూటి కలెక్టర్లు సుధారాణి, ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 437 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆయా శాఖల జిల్లా, మండల అధికారులు నిత్యం మానిటర్ చేయాలన్నారు. సకాలంలో సంతృప్తికరస్థాయిలో అర్జీలను పరిష్కరించాలని, నాణ్యతగా పరిష్కరించి రీఓపెన్ కాకుండా చూడాలని ఆదేశించారు. వికసిత్ భారత్ సంకల్పయాత్రకు సంబంధించి జిల్లాలో 26వతేదీ నుండి జనవరి 26వతేదీన వరకు 60 రోజుల పాటు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి విస్తృతంగా తెలియచేయాలన్నారు. ఇందులో భాగంగా ఐఇసి యాక్టివిటీలను అమలు చేయాలన్నారు. షెడ్యూల్ ప్రకారం కార్య క్రమాలు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అశోక్‌కుమార్‌రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖాధికారి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, మెప్మా పిడి విజయలక్ష్మి, డిపిఒ ప్రభాకర్‌రావు, ఎల్‌డిఎం సత్యరాజ్, డిటిసి వీర్రాజు, డిఎస్ఒ శోభారాణి, నగరపాలక సంస్థ కమీషనర్ భాగ్యలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇషాన్‌బాషా, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, డిటిడబ్ల్యుఒ అన్నాదొర, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, డిఇఒ నాగరాజ్, వికలాంగుల సంక్షేమశాఖ ఎడి రసూల్, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎల్ పాల్ రవికుమార్, ఆర్అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, కలెక్టరేట్ ఏఒ శ్రీధర్, మార్కెటింగ్ ఎడి చౌదరి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ బాలాజీ, పుణ్యవతి, ఈశ్వరయ్యశెట్టి, విశ్వనాథ్, స్పందన తహశీల్దార్ వాణిశ్రీ, బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రమణ్యం, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, డిఎల్‌డిఒ ఓబులమ్మ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలు వేగవంతంగా పరిష్కరించండి

స్పందన అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయంజిల్లా కలెక్టరేట్‌లో స్పందన సమావేశ మందిరం నందు జగనన్నకు చెబుదాం, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నందు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుతో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, గ్రామ, వార్డు సచివాలయాల కో ఆర్డినేటర్ శివారెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, తదితరులు పాల్గొని జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలపై విచ్చేసిన ప్రజలతో 322 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిఆర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని ఆదేశించారు.

చట్టం కల్పించే సౌకర్యాలు దివ్యాంగులు వినయోగించేలా చూడండి

చట్టం కల్పించే సౌకర్యాలను ప్రభుత్వ ఆదేశానుసారం దివ్యాంగులు ఉపయోగించుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిర ప్రాంగణంలో వివిధ మండలాల్లో దృష్టి, శ్రవణలోపం కలిగిన 15 మంది విద్యార్థులకు కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఇఒ మీనాక్షిల చేతుల మీదుగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సమగ్రశిక్ష అభియాన్ ద్వారా డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో భాగంగా విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అందువల్ల ఉపాధ్యాయులు విద్యాప్రమాణాలు పెంచేలా వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసే విధంగా కృషి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా దివ్యాంగ విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు. అనంతరం దివ్యాంగ పిల్లలతో కలెక్టర్ కొద్దిసేపు ముచ్చటించారు. విద్యలో బాగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విలీన విద్య కో ఆర్డినేటర్ ఆనంద్‌బాబు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

22న రాష్ట్రపతి, గవర్నర్‌ల రాక

పుట్టపర్తిరూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీసత్యసాయి డీమ్డ్ యూనివర్శిటీ 42వ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు ఈ నెల 22వ తేది పుట్టపర్తి చేరుకోనున్నారు. అధికారిక ప్రకటన మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కంటే ముందుగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సతీసమేతంగా ఈ నెల 21 మంగళవారం రోజున గన్నవరం విమానాశ్రయం నుండి బెంగుళూరు కెంపేగౌడ విమానాశ్రయం చేరుకొని, ఆరోజురాత్రి బెంగుళూరు లాల్‌బాగ్‌రోడ్డులోని రంకాపార్క్ అపార్ట్‌మెంట్స్‌లో బసచేయనున్నారు. 22వ తేది ఉదయం 10:00 గంటలకు అక్కడి నుండి బయలుదేరి రోడ్డు మార్గం గుండా చిలమత్తూరు మండలంలోని రక్ష అకాడమీకి 11:45 గంటలకు చేరుకుంటారు. అక్కడ కొద్దిసేపు విశ్రాంతి అనంతరం 12:00 గంటలకు రక్షా అకాడమీ నుండి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు పుట్టపర్తి ప్రశాంతి నిలయం చేరుకోనున్నారు. అక్కడ శాంతిభవన్ అతిథి గృహం నందు మధ్యాహ్నభోజనం ముగించుకొని 02:15 గంటలకు భారత రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటుండంతో రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకోనున్నారు. మధ్యాహ్నం 02:45 గంటలకు రాష్ట్రపతికి స్వాగతం పలికి అక్కడి నుండి రాష్ట్రపతితో పాటు రోడ్డు మార్గం గుండా ప్రశాంతి నిలయం చేరుకొని భగవాన్‌సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకోనున్నారు. ప్రశాంతి నిలయంలో జరిగే 42వ స్నాతకోత్సవ వేడుకలలో రాష్ట్రపతి, గవర్నర్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొననున్నారు. సాయంత్రం 04:15 గంటలకు స్నాతకోత్సవం ముగిసిన వెంటనే 04:20 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయం బయలుదేరి వెళ్ళి అక్కడ 04:30 గంటలకు రాష్ట్రపతికి గవర్నర్ వీడ్కోలు పలకనున్నారు. అక్కడి నుండి గవర్నర్ తిరిగి ప్రశాంతి నిలయం చేరుకొని శాంతిభవన్ అతిథి గృహంలో విశ్రాంతి తీసుకోనున్నారు. అటుపిమ్మట సాయంత్రం 05:30 గంటలకు ప్రశాంతి నిలయం నుండి రోడ్డు మార్గం గుండా బయలుదేరి రాత్రి 06:30 గంటలకు చిలమత్తూరు మండలంలోని రక్ష అకాడమీకి చేరుకుంటారని అధికారులు తెలియజేశారు. అక్కడ 15 నిమిషాలు ఉండి రాత్రి 06:45 గంటలకు అక్కడి నుండి బయలుదేరి బెంగుళూరులోని జయమహల్ మేయిన్‌రోడ్డులో గల చామరవజ్ర మాణిక్యకు బయలుదేరి వెళ్ళనున్నట్లు అధికారులు తెలియజేశారు.

ప్రభుత్వ కుట్ర.. తీర్పుతో బహిర్గతం

చంద్రబాబు వద్ద ఉన్న కాలవ శ్రీనివాసులు

- మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, నవంబర్ 20 ప్రభాతవార్త:

తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడి బెయిల్ పిటిషనుపై సోమవారం వెలువడిన హైకోర్టు తీర్పు ప్రజాకాంక్షను ప్రతిఫలించిందని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కేసులో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారన్న సిఐడి అభియోగాలకు ఎక్కడా కనీస సాక్ష్యాధారాలు లేవని న్యాయమూర్తి వాఖ్యానించడం దర్యాప్తులో ప్రభుత్వ డొల్లతనాన్ని చాటుతుందన్నారు. సుమారు రూ.370కోట్లు షెల్ కంపెనీలకు వెళ్ళాయనడానికి, వాటి నుంచి చంద్రబాబు, లేదా ఆయన పార్టీ ఖాతాలకు నిధులు మళ్ళించారనడానికి ప్రాసిక్యూషన్ ఎలాంటి సాక్ష్యాలు సమర్పించలేదని కోర్టు చెప్పిందన్నారు. నిధులు చేతులు మారినట్లు ఇన్‌కమ్‌ట్యాక్స్ నోటీసుల్లో తేలిందని సలహాదారు సజ్జల లాంటి వారు చేస్తున్న ఆరోపణలు కూడా నిరాధారమైనవని ఈ తీర్పులో అర్థమైందన్నారు. ప్రాథమిక ఆధారాలు లేకుండా అత్యంత దుర్మార్గంగా జగన్ సర్కారు చంద్రబాబును అరెస్టు చేసిందన్న తమ వాదనలు ఈ రోజు నిజాలయ్యాయన్నారు. నిధులు విడుదల చేయమనడం సీఎం హోదాలో చంద్రబాబు అవినీతి చేసినట్లు కాదనని న్యాయస్థానం తన తీర్పులో స్పష్టం చేసిందన్నారు. దీన్ని బట్టి కేవలం రాజకీయ కక్షతో ప్రభుత్వం తమ నాయకుడిని వేధిస్తోందన్న సత్యం బహిర్గతమైందన్నారు. ఈ కేసులో చంద్రబాబుకు 17ఎ సెక్షను వర్తింస్తుందని సుప్రీం కోర్టు కూడా త్వరలో ఉత్తర్వులు వెలువరిస్తే కడిగిన ముత్యంలా ఆయన మన ముందుటారని చెప్పారు. ఏతప్పు చేయని ప్రజా నాయకుడు చంద్రబాబును అన్యాయంగా జైలుకు పంపిన జగన్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకుంటారనని కాలవ హెచ్చరించారు.

ఐదేళ్ల టీడీపీ పాలనలో ఒక్క రోడ్డైనా వేశారా..?

- రూ.800 కోట్లతో నగరంలో అభివృద్ధి పనులు చేపట్టాం - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 20 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో టిడిపి ఐదేళ్ల పాలనలో ఒక్క రోడ్డు అయినా వేశారా అని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. నగరంలోని 14, 20వ సచివాలయాల పరిధిలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ఆయా సచివాలయాల పరిధిలో పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం సచివాలయాల పరిధిలో ప్రజలకు అందించిన ఆర్థిక సాయాన్ని వివరించే ప్లెక్సీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల వద్ద నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐదేళ్లపాటు టిడిపి-జనసేన-బిజెపిలు కలిసి ప్రభుత్వం పనిచేసినా ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టినా పాపాన పోలేదన్నారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో తాము అధికారంలోకి వచ్చాక రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించి ఇప్పటికే రూ.650 కోట్ల పనులను కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. తాము అభివృద్ధి చేస్తున్న రోడ్ల వద్ద తాము వేసిన రోడ్లపై వెళ్లి అభివృద్ధి జరగలేదంటూ ఫోటోలకు ప్రతిపక్ష పార్టీలు ఫోజులు ఇవ్వడం సిగ్గు చేటు అన్నారు. నగరంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతోందని, ప్రజలు కూడా అభివృద్ధిని గుర్తిస్తున్నారని, కానీ కళ్లు ఉండి అభివృద్ధిని చూడలేని కబోదుల్లా ప్రతిపక్ష నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని, ప్రజలు కూడా తమను విస్మరించి గత ఎన్నికల్లో తమను ఆదరించడమే కాకుండా తాము చేసిన అభివృద్ధిని చూసి రెండేళ్ల తర్వాత జరిగిన ఎన్నికల్లో కూడా టిడిపిని పూర్తిగా స్థానం లేకుండా చేశారని, మా ప్రభుత్వం పట్ల ప్రజలకు ఉన్న నమ్మకానికి ఫలితాలే నిదర్శనమన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయబోమని స్పష్టం చేశారు. ఆయా కార్యక్రమాల్లో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఏకెఎస్ ఫయాజ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, నగరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లక్ష్మన్న, కార్పొరేటర్లు లక్ష్మిదేవి, దేవి, బాబాఫకృద్దీన్, క్లస్టర్ అధ్యక్షులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 20-11-2023 PM 10:34 Page 1

అవినీతి రహిత ప్రభుత్వం వైసీపి ప్రభుత్వం - ఎంపిపి

బ్రహ్మసముద్రం నవంబర్ 20 ప్రభాతవార్త,

సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభిస్తున్న దృశ్యం

మండలంలోని పిల్లల పల్లి సచివాలయంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ తలారి గోవిందప్ప అధ్యక్షతన సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించిన అనంతరం ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అవినీతికి తావులేని పాలన జగనన్నతోనే సాధ్యం అని అన్నారు.ఆంధ్రాకు జగన్ ఎందుకు సీయం కావాలి అంటే ప్రజల ఇబ్బందులు కలుగకుండా వందశాతం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన జగన్ రాబోవే తరాలకు వారదిగా నిలిచి ప్రజలకు మరింతసేవలు అందించాలంటే మళ్ళీ జగన్‌ను గెలిపించుకోవాలని ప్రజలకు వివరించారు. అనంతరం కన్వినర్ బసవరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు సంక్షేమ ఫలాలుఅందాలంటే నాయకులు,జన్మభూమి కమిటీని కలవవలసిందని వైసీపి ప్రభుత్వం అర్హులైతే వాలెంటీరు,సచివాలయ సిబ్బంది అర్హులైన వారిని గుర్తించి సంక్షేమఫలాలు అందిస్తారని అన్నారు.ఈకార్యక్రమంలో ఈఒఆర్‌డి వెంకట్‌నాయుడు,పంచాయితీ కార్యదర్శి కవిత,డీలర్ హనుమంతరెడ్డి, సచివాలయ సిబ్బంది,వాలెంటీర్లు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

బ్రహ్మసముద్రం నవంబర్ 20 ప్రభాతవార్త,

విద్యార్థులకు మహుమతులు అందజేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు సభకు ముఖ్య అథిదిగా జిల్లాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రమౌళి పాల్గొని 14 తేది నుండి 20 తేదీవరకు గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించిన లైబ్రెరియన్ ఎరిస్వామి సోమవారం ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి విద్యార్థులకు వ్యాసరచన,పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.అనంతరం గ్రంథాలయంలో పుస్తకపఠనం ద్వారా విద్యార్థులు తెలుసుకోగలిగే వాటిని విద్యార్థులకు వివరించారు,ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

వైయస్ఆర్ భీమా తక్షణసాయం అందిస్తున్న జడ్‌పిటీసి ప్రభావతి

బ్రహ్మసముద్రం నవంబర్ 20 ప్రభాతవార్త,

వైయస్ఆర్ భీమా తక్షణసాయం అందిస్తున్న జడ్‌పిటీసి

మండల కేంద్రంలో అదివారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నైట్‌వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న నరసింహులు గుండెపోటుతో అదివారం మృతిచెందిన విషయం తెలుసుకొన్న జడ్‌పిటీసి ప్రభావతి సోమవారం కుటుంభ సభ్యులను పరామర్శించి మృతునికి నివాళులు అర్పించారు.అనంతరం వైయస్ఆర్ భీమా తక్షనసాయంకింద మృతుని భార్యకు పదివేలరుపాయలు అందించారు,ఈ కార్యక్రమంలో ఎంపిటీసి నాగలక్ష్మీ,వైస్ సర్పంచ్ కొల్లప్ప,యేసఫ్, ఉమక్క,వాలెంటీర్లు,వెల్ఫర్ అసిస్టెంట్,తదితరులు పాల్గొన్నారు

నూతన సిమెంట్ రోడ్డును పరిశీలించిన వైస్ ఎంపిపి

శెట్టూరు, నవంబర్ 20 ప్రభాతవార్త

నూతన సిమెంట్ రోడ్డును పరిశీలిస్తున్న వైస్ ఎంపిపి

శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామంలో అభివృద్ది లక్ష్యంగా గ్రామంలో ఎక్కడ కూడా నీరు నిల్వ లేకుండా సిమెంట్ రోడ్డులను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆశీస్సులు, ఆదేశాల మేరకు గ్రామంలో బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కాలనీల్లో రోడ్డులను చేయడం జరిగింది. ఈ రోడ్డులను చేయడంతో ఎ న్నో కాలాలపాటు వేచి ఉన్న అక్కల నెరవేరిందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే పని నాణ్యతను వైస్ ఎంపిపి, సర్పంచు దగ్గరుండి పర్యవేక్షించి, పనులు నాణ్యత ఎక్కడ కూడా తగ్గకుండా చూడాలని కాంట్రాక్టర్లు ఆదేశించారు.

ఘనంగా జాతీయ గ్రంథాల వారోత్సవాలు

శెట్టూరు, నవంబర్ 20 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ

మండల కేంద్రంలో 56 జాతీయ గ్రంథాలయ వారో త్సవంలో భాగంగా నేడు(మంగళవారం) ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచుకుమార్, ఎంఈఓపాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా పాఠశాల పిల్లలకు వ్యాసరచనలు చిత్రలేఖనం సంబంధించి పోటీ పరీక్షలు గ్రంథాలయ శాఖ వారు నిర్వహించారు. ఈ పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేనయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సర్పంచు కుమార్ ఎంఈఓ శ్రీధర్,కుందుర్పి, ఎంఈఓ, అలాగే ఉపాధ్యాయులు నరసింహులు, వెంకటేష్, పాఠశాల విద్యార్థులు, విద్యార్థినీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

బెలుగుప్ప, నవంబర్ 20 ప్రభాతవార్త

బహుమతులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో 56వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయంలో సోమవారంతో ముగిశాయని, గ్రంథాలయ అధికారి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ వారం రోజులు జరిగిన వారోత్స వాల్లో విద్యార్థులకు పుస్తకపఠనం, వక్తృత్వపు పోటీలు, క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి మండల విద్యాధికారి మల్లారెడ్డి బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వెళ్లి అక్కడున్న పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సన్‌రైజర్స్ కరస్పాండెంట్ మారెన్న, ఎరిస్వామి, సన్‌రైజర్స్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ల పోస్టులకు నేడు ఇంటర్వూలు

రాయదుర్గం రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త:

పట్టణంలోని మున్సిపాలిటి పరిధిలో ఉన్న 1,6,9,12,16వ సచివాలయాలో ఐదు వాలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నందున ఆ ఖాళీ ఉన్న వాలంటీర్ పోస్టులకు నేడు ఉదయం 11గంటలకు ఇంటర్వూలను పట్టణంలోని మున్సిపాలిటిలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలలో పేర్కొన్నారు. కావున దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అందరూ ఇంటర్వూలకు హాజరు కావాలని, సంబందిత వరిజినల్ మరియు జిరాక్స్ దృవపత్రాలను వెంట తీసుకురావాలని ఆయన తెలిపారు.

చంద్రబాబుకు బెయిల్ నేపథ్యంలో సంబరాలు ..

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త

సంబరాలు చేసుకుంటున్న టిడిపి నేతలు

తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడుకు బెయిల్ వచ్చిన నేపథ్యంలో సోమవారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్ ముందు టీడీపీ శ్రేణులు కోలాహలం సృష్టించారు. కళ్యాణదుర్గం తేదేపా ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో జనసైనికులతో కలిసి భారీ సంఖ్యలో హాజరైన తెలుగు యువత కార్యకర్తలు నాయకులు ఒకరికొకరు సీట్లు పంచుకుని బాణసంచా పేల్చారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి సంబరాలు చేసుకున్నారు. న్యాయం గెలిచిందని తమ నేత కడిగిన ముత్యంలా బయటికి వస్తాడని ఊహించిందేనని ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రంథాలయాలు పుస్తకబాండాగారాలు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త

అతిథులను సన్మానిస్తున్న దృశ్యం

రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి స్థానిక కళ్యాణదుర్గం గ్రంథాలయంలో గ్రంథాల య అధికారి హెచ్.శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశం లో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం వనజ, సరస్వతి విద్యా మందిరం ప్రధానోపాధ్యాయులు తిరుమరావు, తెలుగు పండిట్ మూర్తి, జెర్నలిస్టు లింగ ప్రసాద్, రాజేష్, ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్న సమావేశంలో వక్తలు పుస్తకం మనకు మంచి నేస్తం అని జ్ఞానాన్ని సముపార్జించడానికి పుస్తకం ముఖ్యమని గ్రంథాలయాలు ఏర్పాటు మన పూర్వికులు ఎంతో మంది ఆస్తులను పోగొట్టుకున్నారు. వారి త్యాగాలను స్మరిస్తూ గ్రంథాలయం వారోత్సవాల సందర్భంగాస్కూల్ పిల్లలకు వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ, ప్రసంసాపత్రాలు పంపిణీ చేశారు. సామాజిక సేవలో జిల్లా, రాష్ట్రస్థాయిలో విశేషమైన సేవలు అందిస్తున్న చల్లా కిషోర్ చౌదరిని అతిథులు, గ్రంథాలయ అధికారులు సన్మానం చేశారు.

ఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవం

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార చైర్మన్ బి.సుభాన్

అంతర్జాతీయ బాలల దినోత్స వాన్ని పురస్కరించుకుని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో హిందూపురం రోడ్డులోని స్థానిక గోల్డెన్ బెల్స్ హై స్కూల్‌లో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార చైర్మన్ బి.సుభాన్ మాట్లాడుతూ.. బాలల హక్కులు, బాధ్యతల గురించి తెలియజేస్తూ ప్రభుత్వం ను ంచిపిల్లలకు రావాల్సిన సౌకర్యాలను అలాగే రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఎ ప్రకారం 14 సంవత్సరాలు లో పల ఉన్న ప్రతి పిల్లలూ స్కూలులోనే కనిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వివిధ చట్టాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. సదరు కార్యక్రమంలో బంక్ అసోషియేషన్ అధ్యక్షులు టి.దేవేంద్ర, సీనియర్ న్యాయవాది కె.తిప్పేస్వామి, దాదాఖలందర్, దిలీప్‌కుమార్, పట్టణ ఎస్ఐ యువరాజ్, స్కూల్ ప్రిన్సిపాల్ జీన్స్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

చరిత్రలోనే విప్లవాత్మకమైన పరిపాలన

- కుల మత పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

గుమ్మఘట్ట, నవంబర్ 20 ప్రభాతవార్త

సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైకాపా నాయకులు

చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా విప్లవాత్మక పరిపాలన వైసిపి ప్రభుత్వం అందిస్తోందని జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు మండల కన్వీనర్ గౌని లక్ష్మికాంతరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గోనబావి గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన మా నమ్మకం నువ్వే జగన్, ఎందుకు జగన్ కావాలి సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు గౌని లక్ష్మికాంతరెడ్డి మాట్లాడుతూ.. విప్లవాత్మకమైన మార్పులతో గత పాలకులకు భిన్నంగా మేనిఫెస్టో పొందుపరిచిన 99 శాతం వాగ్దానాలను అమలు చేయడం ద్వారా జగన్ చెప్పాడంటే చేస్తాడని, మాట నిలబెట్టుకుంటాడని, కష్టమైన, నష్టమైనా అండగా ఉంటాడనే మంచి పేరును దేవుడి దయతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలన ద్వారా ప్రజలకు మన ప్రభుత్వం తోడ్పాటునిస్తుంది. భారతదేశంలోని మొట్టమొదటగా సంక్షేమ పథకాలను కచ్చితంగా అమలు పరిచి ప్రజలకు అందించడమే వైసీపీ ధ్యేయంగా కులమతాలకు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి సురేష్‌బాబు, సర్పంచులు రమేష్, రాజేష్, ఉమేష్, ఎంపిటిసిలు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బిడిపి గోవిందు సచివాలయ కన్వీనర్ బిటిపి వన్నూరుస్వామి, మాజీ సర్పంచు చిత్ర శేఖరప్ప, కేఎం.రాజు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు బెయిల్ టిడిపి నేతల సంబరాలు

గుమ్మఘట్ట, నవంబర్ 20 ప్రభాతవార్త

స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబుకు హై కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా మండల టిడిపి నేతల్లో ఆనందాలకు హద్దులు లేకుండా పోయాయి. సంబరాలు అంబరాన్ని తాకేలా మండల వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో హర్షం వ్యక్తం చేశారు. ఆగస్టు నెల 9వ తేది చంద్రబాబు స్కిల్ కేసులో అరెస్టు అయ్యాడు. అయితే ఈ కేసులో నాలుగు వారాలపాటు బె యిల్ మంజూరు చేస్తూ కోర్టు తీర్పునిచ్చింది. అనారోగ్య కారణాల రీత్యా మద్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థిస్తూ అనుబంధ పిటిషన్ దాఖలు చేయగా.. దీనిపై వాదనలు పూర్తయిన తరువాత కోర్టు తీర్పునిస్తూ వెల్లడించింది. దీంతో 52 రోజుల రిమాండ్ తరువాత చంద్రబాబుకు మద్యంతర బెయిల్ లభించింది. గతంలో మద్యంతర బెయిల్ మంజూరు కాగా, ప్రస్తుతం హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావడంతో చంద్రబాబు నేతల్లో చిరునవ్వు, టీడీపీ పార్టీ నేతల్లో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ కావల నన్నన్న, రైతు విభాగ కార్యదర్శి మిద్దింటి ధనవేంద్ర కెపి దొడ్డి నాగరాజు, సర్పంచులు నాగరాజు, విజయలక్ష్మి, టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

డి.హిరేహాళ్ నవంబరు 20 ప్రభాతవార్త

మద్యం మత్తులో నాగరాజు(28) వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన డి.హిరేహాళ్‌లో ఆదివారం రాత్రి పొద్దు పోయాక చోటు చేసుకుంది. పోలీసులు ఈందించిన వివరాల మేరకు మండల కేంద్రంలోని పోలీస్టేషన్ సమీపంలో ప్రధాన జాతీయరహదారిపై బళ్ళారినుండి బెంగుళూరు వైపు వెళ్తున్న గుర్తు తెలియని లారీకి అడ్డంగా పరుగెత్తు కెళ్ళి లారీ కింద పడి బలవన్మరణంకు పాల్పడ్డాడు. ఈదృశ్యాలు సిసికెమెరాలో గుర్తించిన పోలీసులు అప్రమత్తమయ్యేలోగా లారీ వేగంగా వెళ్ళి పోయిందని వారు తెలిపారు. మద్యం సేవించే వాడని మత్తులో ఏమీచేస్తానన్న ఆలోచన లేకుండా ప్రవర్తించే వాడని స్టేషన్‌కు చేరుకున్న కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసునట్లు ఎస్ఐ తెలిపారు.

తెగిన వంతెన వద్ద టిడిపి, జనసేన నిరసన

హిందూపురం, నవంబర్ 20 ప్రభాతవార్త

తెగిపోయిన బ్రిడ్జి వద్ద నిరసన చేస్తున్న దృశ్యం

రెండేళ్ల క్రితం భారీ వర్షాలకు స్థానిక మున్సిపల్ పరిధి లోని పోచంపల్లి వద్ద వున్న కాజ్‌వే వంతెన తెగిపోగా ఇంతవరకు వైసిపి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ టిడిపి, జనసేన నాయకులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. గత నెలలో దెబ్బతిన్న బ్రిడ్జి వద్ద ద్విచక్రవాహనదారుడు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన విషయాన్ని వారు గుర్తు చేశారు. జగన్‌కు వైసిపి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంబికా లక్ష్మినారాయణ, డిఇ రమేష్, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి బేవనహళ్లి ఆనంద్, హెచ్ఎస్ రాము, తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి

-టిడిపి, జనసేన నాటకాలు జనం నమ్మరు

-టిడిపికి కౌంటర్ ఇచ్చిన వైసిపి

హిందూపురం, నవంబర్ 20 ప్రభాతవార్త

మీడియాతో వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి

వాస్తవాలు తెలుసుకోకుండా పోచంపల్లి బ్రిడ్జి నిర్మాణం విషయంలో తమ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని టిడిపి, జనసేన ఆరోపించడాన్ని వైసిపికి చెందిన మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, తదితరులు తీవ్రంగా ఖండించారు. స్థానిక వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికవేణు కార్యాలయంలో సోమవారం సాయంత్రం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి తెగిపోయిన అంశాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించారన్నారు. బ్రిడ్జి తెగిపోయినప్పుడు అప్పట్లో 10 లక్షలతో ఇనుప వంతెన తాత్కాలికంగా నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. శాశ్వత నిర్మాణం కింద ఆర్‌అండ్‌బి నిధులు 80 లక్షలతో కొత్త బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు కూడా పూర్తయ్యాయని స్పష్టం చేశారు. పనులు ప్రారంభమయ్యాయని ఇదేమి తెలుసుకోకుండా ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు చేయాలనుకోవడం ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో నేరుగా లబ్దిదారుల ఖాతాలకు ప్రభుత్వం పథకాల సొమ్ము కోట్లాది రూపాయలు జమ అయ్యాయని గణాంకాలతో సహా వారు వివరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు శివకుమార్, ఆసిఫుల్లా, నాగేంద్రబాబు, రోషణ్‌అలీ, కొట్నూరు మల్లికార్జున, గిరి, మల్లికార్జున, షాజియా, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

హెచ్చెల్సీకాలువలో గుర్తు తెలియని మృతదేహం...

బొమ్మనహాళ్, నవంబర్ 20 ప్రభాతవార్త:



కాలువలో తేలాడుతున్న గుర్తు తెలియని శవం...

మండలంలోని దేవగిరిక్రాస్ సమీపంలో ఉన్న హెచ్చెల్సీ 1వ డిస్టిబ్యూటరీ బ్రాంచ్ కాలువలో సోమవారం గుర్తు తె లియని(45)సంవత్సరాల మృతదేహంను స్థానికులు గుర్తించారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు శవానికి పింక్ రంగు ఫుల్ చొక్కా, కాఫీ రంగు డ్రాయర్ మాత్రమే ఉన్నాయన్నారు. హెచ్చెల్సీ ప్రధాన కాలవ నుండి బ్రాంచ్ కాలువలోకి వచ్చిందని గుర్తించినట్లు తెలిపారు. అక్కడే పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియలు జరిపామన్నారు. మృతదేహం 40 నుండి 45సంవత్సరాల వయస్సు ఉంటుందని, ఎవరైనా ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని హెచ్‌కానిస్టేబుల్ నాగేంద్ర తెలిపారు.

పాఠశాలల గ్రంథాలయాలకు పుస్తకాలు పంపిణీ

లేపాక్షి, నవంబర్ 20 ప్రభాతవార్త

పుస్తకాలను అందచేస్తున్న ఎంఇఒ నాగరాజు

మండలంలోని పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల గ్రంథాలయాలకు పుస్తకాలతో పాటు క్రీడా సామాగ్రిని ఎంఇఒ నాగరాజు సోమవారం అందచేశారు. మండలంలోని 43 ప్రాథమిక పాఠశాలలు, ఐదు ప్రాథమికోన్నత ప్రాఠశాలలు, 10 ఉన్నత పాఠశాలలు, ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు గ్రంథాలయ పుస్తకాలతో పాటు క్రీడా సామాగ్రిని అందచేశారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

లేపాక్షి, నవంబర్ 20 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు

లేపాక్షి మండల కేంద్రం లోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జయసింహరాజు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ముగిశాయి. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సుధామణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన గని అన్నారు. గ్రంథాలయంతో విద్యార్థులు, నిరుద్యోగులు అనంతమైన విజ్ఞానాన్ని పొందవచ్చన్నారు. గ్రంథాలయంలో ప్రాచీన గ్రంథాలతో పాటు ఆధునిక సాహిత్యము, ఆధునిక విజ్ఞానానికి సంబంధించిన పలు పుస్తకాలు వున్నాయన్నారు. ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వపు పోటీల్లో ప్రతిభ చూపిన 15 మంది విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, భూతరాజు, చిన్నికృష్ణ, సుజాత, శ్రీదేవి, ఇలియాజ్, పాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

చిలమత్తూరు, నవంబర్ 20 ప్రభాతవార్త

బహుమతులు అందచేసిన దృశ్యం

మండల కేంద్రలోని జిల్లా పరిషత్ పొట్టి శ్రీరాములు హైస్కూల్‌లో సోమవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు వివేకానందమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రఘు, ఎర్రిస్వామి, విశ్వనాథ్, రత్నమయ్య మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాలని, గ్రంథాలయాలు పుస్తక ప్రియులకు జ్ఞాన మందిరాలుగా వుంటాయన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండి గ్రంథాయాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యావంతులు కావాలన్నారు. వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందచేశారు. అదేవిధంగా దాత హరర్జున పేద విద్యార్థులకు మెంబర్‌షిప్ కొరకు 2 వేల రూపాయలను అందచేశారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మల్లికార్జున, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, పుర ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం

డి.హిరేహాళ్ నవంబరు 20 ప్రభాతవార్త

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

గ్రంథాలయాల పరిధిలో జరుగిన 56వ గ్రంథాలయాల వారోస్తవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు గ్రంథాలయ అధికారిణి ఉషారాణి బహుమతులు అందజేశారు. సోమవారం మండల కేంద్రమైన డి.హిరేహాళ్‌లోని జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో ఆమె ఆ పాఠశాల ఉపాధ్యా బృందంతో కలసి బహుమతులు వితరణ చేశారు. గత వారం పాఠశాలలో 7వ, 8వ, 10వ తరగతి విద్యార్థినిలకు నిర్వహించిన వివిధ రకాల వ్యాసరచన పోటీల్లో విజేతులుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలో గెలుపొందిన చిత్రలేఖ, అంకిత, ఐశ్వర్య, అనుపమ, సింధు లకు జి.కె.పుస్తకాలు, అట్లాస్ తదితర బహుమతులను అందించి విద్యార్థుల్లో స్ఫూర్తి, ప్రోత్సాహం నింపారు. ఈ సందర్భంగా గంద్రాలయ అధికారిణితో పాటు ముఖ్య అథితిగా పాల్గొన్న మధుసూదన మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి వ్యాసరచన, చిత్ర లేఖనం, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచిస్తూ ఆ పాఠశాల ఉపాధ్యా బృందంకు కృతజ్ఞతలు తెలిపారు.

రైతులను తక్షణం ఆదుకోవాలి...సిపిఎం

డి.హిరేహాళ్ నవంబరు 20 ప్రభాతవార్త

తహశిల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

అతివృష్టితో నష్టపోయిన అన్నదాతలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం కార్యవర్గ సభ్యులు తహసీల్దారు బాల ఈశ్వర్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. సోమవారం సిపిఎం నాయకులు నాయకుల లోకేష్, మల్లికార్జునల ఆధ్వర్యంలో డి.హిరేహాళ్ మండల కేంద్రం లోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారును కలుసుకుని రైతుల దైనందన పరిస్థితి వివరించి వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రకాల పంటలు సాగుచేసి నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు పంటల బీమా, పంట నష్ట పరిహారం వర్తించేసి ఆదుకోవాలని ఈ కార్యాక్రమం సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం జరిగిందన్నారు. బీమా, పరిహారం చిరుధాన్యం రైతులకు సైతం అందేలా రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు చర్యలు చేపట్టి వెంటనే జిల్లా వారిగా ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో

03ATP20_03ATP20.qxd 20-11-2023 PM 10:56 Page 1

ముగిసిన గ్రంధాలయ వారోత్సవాలు

బుక్కరాయసముద్రం నవంబర్ 20 ప్రభాతవార్త

జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు సోమవారం ముగింపు సమావేశం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో గ్రంధాలయంలో శాఖ అధికారి విజయభాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅథితులుగా ఎంపీపీ సునీత,సర్పంచు పార్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ విద్యార్థులు ప్రజలు సెల్‌ఫోన్ వాడకంను తగ్గించి పుస్తక పఠనం చేసి తగినంత విజ్ఞానాన్ని సేకరించవచ్చన్నారు.(గంధాలయంలో వివిరకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. వాటిని చదివి విజ్ఞాన వంతులు కావాలని పేర్కొన్నారు.చినిగిన చొక్కాఅయినా వేసుకో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అని కందుకూరు వీరేశలింగం పంతులు చెప్పిన విదానాన్ని పాటిద్దాం.మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీఠవేశారని గుర్తుచేశారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకొని విద్యారంగ ంలో మంచి ర్యాంకులు సాదించా లన్నారు. ఈ సందర్భంగ విద్యా ర్థులు వివిద క్రీడల్లో ప్రావీణ్యం మును చూపించిన వారికి ప్రథం,ద్వితీయ,తృతీయ బహుమ తులను అందజేశారు.ఈ కార్యక్ర మంలో ఏపీటీడబ్ల్యు ప్రిన్సి పాల్ ప్రభాకర్,రిటైయిడ్ గ్రంధాల య అదికారి సత్యనారాయణ, ఉపా ధ్యాయులు గోపాల్, చంద్ర శ్రీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంధాలయ వారోత్సవాల్లో పాల్గొన్న ఎంపీపీ సునీత,సర్పంచు పార్వతి

బాలలు జాతీయసంపద వారి హక్కులను కాపాడటం అందరి భాధ్యత

ఐసిడిఎస్ పిడి శ్రీదేవి పిలుపు

బుక్కరాయసముద్రం నవంబర్ 20 ప్రభాతవార్త

అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం,బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు కార్యక్రమం బుక్కరాయసముద్రం మండలకేంద్రంలోని కెజిబివి లో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅథితులుగా స్రీ శిశు సంక్షేమశాఖ పిడి శ్రీదేవి హాజరైనారు.వారితోపాటు మహిళా శిశు సంక్షే మశాఖ అనుబంధ విబాగాలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098,జిల్లా బాలల పరిరక్షణ సమితి వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ఐక్యరాజ్య సమితి బాలల హక్కుల వడంబడిక ప్రకారం బాలల హక్కులు అయినటు వం టి జీవించే హక్కు,రక్షణ పొందేహక్కు,భాగస్వామ్యపు హక్కును మ ంమం దరం కలిసి పిల్లలకు ఈ హక్కులను కల్పిస్తూ ఏ బిడ్డ కూడ జీవించ కుండా చనిపోకూడదని అన్నారు.ఆన్లైన్ సేఫ్టీ గురించి దాల్సాఫ్, ఇంస్టాగ్రామ్‌లు ఉపయోగించేపుడు జాగ్రతగా ఉండాలన్నారు.పిల్లలను అన్నీ కార్యక్ర మాల లో వారిని భాగస్వామ్యం చేస్తూ వారి సర్వతో ముఖాభివృద్ధికి అందరూ పాటుపడాలని కోరారు. ప్రతి ఒ క్కరూ తల్లిదండ్రుల మాట వింటూ తల్లిదండ్రులను గౌరవిస్తూ ఉన్నత చదువులు గురించి ఆన్లై న్లో జరిగే మోసాలకు పిల్లలందరు అప్రమత్తంగా ఉండాలన్నా రు. సామాజిక మాద్యమాలలో వచ్చేటువంటి పోస్టులకు లైక్ కొ ట్టడం,షేర్‌చేయడం లాంటివి చేస్తే అత్యంత ప్రమాదకరం అన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎం ఈఒ లింగా నాయక్,సిహెచ్ఎల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కృష్ణమాచారి, కెజి బివి ఇన్‌చార్జి భవాని,డిసిపియుఓఆర్‌డబ్ల్యు వసంతలక్ష్మి, సిహెచ్ఎల్ స్టాఫ్ ఇర్ఫా న్,సురేష్,నాగలక్ష్మి,సుహాసిని,కెజిబివిసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

విజ్ఞానాన్ని పెంపొందించుకోండి - ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

పామిడి, నవంబర్ 20 ప్రభాతవార్త

గ్రంథాలయాల్లోని పుస్తకాలను చదువుతూ విజ్ఞానాన్ని పెంపొందిచుకో వాలని ఎంఈఒ జయానాయక్ పేర్కొన్నారు. ఈనెల 14న ప్రారంభమైన 56 వ జాతీయ గ్రంథాలయ స్వర్ణోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈసం దర్భంగా ఎంఈఒ జయానాయక్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండా గారాలని తెలిపారు. విద్యార్థులంతా విద్యతో పాటు సమాజాన్ని చదువుతూ దేశాభివృద్ధిలో బాగస్వాములు కావాలని సూచించారు. గ్రంథాలయ అధికారి ణి వెంకటలక్ష్మి మాట్లాడుతూ పుస్తకాలను చదవటం అలవాటు చేసు కోవటం ద్వార విజ్ఞానాన్ని పెంచుకోవచ్చని ప్రతిఒక్కరూ గ్రంథాలయంలో పుస్తకాలను చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రంథాలయ స్వర్ణోత్సవాల్లో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం, క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమ తులను అందజేశారు. అంతకుము ందు ప్రభుత్వ టిసి ఉన్నత పాఠ శాల పూర్వవిద్యార్థి గాధిలింగౌడ్ 50 మంది విద్యార్థులకు గ్రంథా లయ సభ్యత్వాన్ని రూ.2500 లు గ్రంధాలయ అధికారిణి వెం క టలక్ష్మికి అందజేయగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కా ర్యక్రమంలో టిసి ఉన్నత పాఠ శా ల ఉపాధ్యాయులు రాంకుమా ర్, కృష్ణ శాస్త్రి, మోడల్, జడ్పీ హెచ్ స్ పాఠశాల ఉపాధ్యాయులు విశ్వనాథ్, అనురాధ, విద్యా ర్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభలో మాట్లాడుతున్న ఎంఈఒ జయానాయక్.

ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

- జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను అమలు చేయండి - తహశీల్దార్, ఎంఈఓలకు వినతిపత్రాన్ని అందజేసిన జర్నలిస్టులు

పామిడి, నవంబర్ 20 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యశిస్తున్న జర్నలిస్టు పిల్లలకు ఆయాపాఠశాలల యాజమాన్యాలు ఉచిత విద్యను అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఎంతైనావుందని వర్కింగ్ జర్నలిస్టు యూ నియన్ నాయకులు గద్దల మల్లిఖార్జున ఆర్.నాగరాజు, సుబ్బన్న, విజ య్, మురళీకృష్ణ, ఆర్,శ్రీనివాసులు, కాళాపురం నాగరాజు, రఫీ, కిరణ్ పేర్కొ న్నారు. వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్యనం దించాలని జిల్లా కలెక్టర్ ఇచ్చన ఉత్తర్వులను వెంటనే అమలు చేసేలా చర్యలు చేపట్టాలంటూ సోమవారం పట్టణానికి చెందిన వర్కింగ్ జర్నలిస్టులు తహశీ ల్దార్, ఎంఈఒలకు వినతిపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలు విద్యాపరమైన ఫీజుల్లో పూర్తిగా రాయితీ ఇవ్వాలంటూ జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆర్.సి నెంబర్ 1389డిఈఒ-ఏటిపి- 2023 ఉత్తర్వులను పట్టణానికి చెందిన ప్రైవేట్ పాఠశాలలను భే ఖాతారు చేస్తున్నారన్నారు. ప్రభు త్వానిక ప్రజలకు వారధిగా విధులు నిర్వర్తిస్తూ సమాజ శ్రేయస్సు కోసం ఎలాంటి స్వలాభేపేక్ష ఆశించకుండా నిస్వా ర్థంగా ముందుకెళ్తున్న జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల యా జమాన్యాలు ముక్కుపిండి మరీ ఫీజులను వసూళ్ళుకు పాల్ప డు తున్నారని వాపోయారు. అధికా రులు స్పందించి జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు జర్నలిస్టు పిల్లలకు ఫీజుల్లో వందశాతం రాయితీని వర్తింపజేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. స్పందించిన తహ శీల్దార్ సునీతాబాయి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయిస్తామని హామి ఇచ్చారు.

తహశీల్దార్ సునీతాబాయికి వినతిపత్రాన్ని అందజేస్తున్న జర్నలిస్టులు.

రాష్ట్రానికి మార్గదర్శకులు జగన్మోహన్‌రెడ్డి

- ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి
- వంకరాజుకాల్వలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం

పామిడి, నవంబర్ 20 ప్రభాతవార్త

అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతను అందిస్తూనే ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మార్గదర్శకు లుగా నిలుస్తున్నారని ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని వంకరాజుకాల్వలో సర్పం చు లక్ష్మిదేవి అద్యక్షతన సోమవారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించి సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరి ంచా రు. ఈసందర్భంగా లిఖిత, భోగాతి మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా ప్రజల ధరికి చేరుస్తుండటం ద్వార వారంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. ప్రభు త్వం అమలు చేస్తున్న పథకాలు సాధిస్తున్న ప్రగతిని చూసి ప్రజలు మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని తద్వార రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని తెలియజేశారు. అంతకుముందు ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురా లు లావనూరు శోభామధు సూదన్‌రెడ్డిని సర్పంచు లక్ష్మిదేవి ఘనంగా సన్మానించారు. అనంతరం వారంతా కలిసి గ్రామంలో వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమం లో ఈఒ ఆర్‌డి శశికళ, పంచాయతీ కార్యదర్శి దేవేంద్ర, వైసీపీ పట్టణ కన్వీనర్ జోజో డే కుమార్, నాయకులు తలారి నరశింహ, కాయల మహేష్, మజ్జిగ రాజశే ఖర్, నక్కా ఓబుళేసు, బైపెరెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, హుసేన్‌ఫీర, పక్కుద్దీన్, చెన్నకేశవులు, లక్ష్మినారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, గృహసారథులు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న సర్పంచు లక్ష్మిదేవి

గ్రామంలో వైసీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మాదిగలు మరో కురుక్షేత్ర మహా సభకు సిద్ధం కావాలి
- యంఆర్‌పిఎస్, యంయస్‌పి, విహెచ్‌పిఎస్ అనుబంధ సంఘాలకు సామ్రాట్ కె.బి.మధు మాదిగ పిలుపు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త

ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యాల యం హైదరాబాద్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పిఎస్, ఎం ఎస్‌పి ముఖ్య కార్యకర్తల సమావే శంలో నవయుగ అంబేద్కర్; మ హాజన నేత, మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా పా ల్గొని మాదిగల అస్తిత్వాన్ని య స్సీ వర్గీకరణ పట్ల నిర్లక్ష్యాన్ని మాదిగల ఉనికినే ప్రమాదంలోకి నెట్టి వేస్తున్న పాలకుల కుట్రలపై విజయవాడ వేదికగా మరో మాదిగల క్షురుక్షేత్ర మహా సభ నిర్వహించడానికి జతీయ కార్యవర్గ సమావేశంలో తీర్మాణం చేయడ మైంది. డిసెంబర్ 5 నుంచి 9 ఫిబ్రవరి 2024 వరకు ఆంధ్రప్రదే శ్‌లోని 175 నియోజకవర్గాల్లో మాదిగల కురుక్షేత్ర మహా సభ సన్నాహక సమాయత్త సభలు నిర్వహించడానికి పర్యటన మొదలవుతుందని తెలిపారు.

మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ నేత కె.బి.మధు మాదిగ

డీలర్లకు కచ్చితమైన తూకం ఇస్తున్నాం - స్టాక్ పాయింటర్ శంకర్

శింగనమల, నవంబర్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్టాక్ పాయింట్ నుంచి పంపిణీ చేస్తున్న బియ్యం బస్తాలు కచ్చితమైన తూకాలతో డీలర్లకు అందిస్తున్నట్లు స్టాక్ పాయింటర్ శంకర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ డీలర్ల ఎదుటే తూకం వేస్తున్నట్లు ఆయన తెలిపారు. టేరివెయిట్ జిల్లా వ్యాప్తంగా ఎవరు ఇవ్వడం లేదని, అటువంటి అవకాశం ఉంటే కచ్చితంగా తాము కూడా ఇస్తామన్నా రు. అంతేకాకుండా అమాలీలకు మినరల్ వాటర్ క్యాన్ కూడా అందుబాటులో ఉంచామని, స్వీపర్ పని చేసినం దుకు ఎప్పటికప్పుడు డబ్బులు చెల్లిస్తున్నామని, ప్రభుత్వం సూచనల మేరకు అమాలీలు ఎవరైనా రూ.3వేలకు పని చేస్తే వారికే స్వీపర్ డబ్బులు ఇస్తామ న్నారు. ఏదైనా తూకంలో తేడాలు ఉంటే తమ వద్దే డీలర్లు చూసుకోవాలని ఆయన తెలిపారు.

స్టాక్‌పాయింటర్ శంకర్

బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం మహోత్సవం

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త

రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 3వతేదీన కార్తీక వనభోజనం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహి ంచేందుకు ఏర్పాటు చేశామని ఆ సంఘం అధ్యక్షులు పామురాయి వెంకటేష్ తెలిపారు. సోమ వార ం స్థానిక శ్రీనివాసనగర్‌లోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ అనంతపురం జిల్లా లోని ప్రతి బలిజ కులస్తుడు కుటుంబ సమేతంగా ఈ వనభోజనం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహాశివునికి పాలా భిషేకం చేసి కార్తీక దీపాలు వెలిగించి భగవంతుని కృపకు పాత్రులు కావాలన్నారు. కార్తీక వన మహోత్సవం కార్య క్రమం సోము లదొడ్డిలోని శ్రీఅశ్వత్థనారాయణస్వామి కట్ట ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అదే రోజు భక్తి కార్య క్రమాలతో పాటు సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమ ంలో బలిజ యువజన సంఘం అధ్యక్షులు రమేష్, మార్కెట్ ఆనంద్, పగడా ల మల్లికార్జున, గిరిధర్ రాయల్, న్యాయవాదులు మురళీకృష్ణ, పద్మ జ, గౌరవ సలహాదారులు కృష్ణ మూర్తి, లక్ష్మిప్రసాద్, ఉపాధ్యక్షులు నాగేష్, సహాయ కార్యదర్శి చలపతి, కార్యవర్గ సభ్యులు అనిల్‌కుమార్, సుబ్ర మణ్య ం, పెద్దన్న, రామకృష్ణ, ప్రభాకర్, నాగభూషణం, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కార్తీక వనభోజన పోస్టర్లను విడుదల చేస్తున్న బలిజ సంఘం నాయకులు

సమగ్ర శిక్ష ఎస్పిడికి సమ్మె నోటీసు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త

సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉ ద్యోగుల సమస్యలను పరిష్కరించా లని కోరుతూ డిసెంబర్ 20న సమ్మె లోకి వెళ్తున్న సందర్భంగా సో మవా రం విజయవాడలో సమగ్ర శిక్ష ఎస్పిడి శ్రీనివాసరావుకు ఎపి సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జేఏసి రాష్ట్ర కమిటీ నాయకులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెఏసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.బాలకాశి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.విజయ్, జనరల్ సెక్రెటరీ బి.కాంతారావు, జెఏసి నాయకులు నాగేశ్వరరావు, రవీంద్రబాబు, రమణ, అనిల్, తాతారావు, గంగరాజు, బ్రహ్మజీరావు, అబ్దుల్లా పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అంబిస్తున్న దృశ్యం

రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం విఫలం

- వైకుంఠం ప్రభాకర్ చౌదరి - 39వ డివిజన్‌లో భవిష్యత్తుకు గ్యారెంటీ.. ఇది బాబు షూరిటీ

అనంతపురం అర్బన్, నవంబర్ 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం చెంది ందని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొ న్నారు. సోమవారం నగరంఒలని 39వ డివిజన్‌లో భవిష్యత్తుకు గ్యారె ంటీ ఇది బాబు షూరిటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ గత ప్రభుత్వంలో చేసిన పనులతో కూడిన కరపత్రాలు అందిస్తూ, గ్యారెంటీ బాండ్లను అందించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. తేదేపా నేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, జనసేనను కలుపుకొని 10 అంశాలతో కూడిన గ్యారెంటీ బాండ్లను ప్రజలకు అందిస్తున్నామని, ప్రజలతో విపరీతమైన స్పందన ఉంద న్నారు. ప్రజలకు తేదేపాపై విశ్వాసం ఉందని, కొందరు దుర్నీతితో ఓటిపి ఇవ్వదద్దఇ చెబుతున్న ప్రజలు టిడిపి పైన విశ్వాసంతో ఓటిపిలు చెప్పి ప్రమాణ పత్రాన్ని తీసుకుంటున్నారని, గత ప్రభుత్వంలో నగర అభివృద్ధికి కృషి చేసి నగరంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, అభివృద్ధే ధ్యేయంగా పని చేశామన్నారు. నాడు మేము చేసిన అభివృద్ధి నగరంలో ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తల్లికి వందనం పేరు తో మీ ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్క రికి ఏడాదికి 15వేల రూపాయలు, ఆడబిడ్డ నిధి నుంచి 18ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500, దీపం పేరుతో ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్‌లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 20 లక్షల మం ది యువతకు ఉపాధి, నిరుద్యోగులకు యువ గళం నిధి నుంచి నెలకు 3ఎ ేలు నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా 20వేల ఆర్థిక సాయం, ఇ ంటింటికీ మంచి నీరు పథకం కింద ప్రతి ఇంట ఇకీ రక్షిత తాగునీటి కుళాయి కనెక్షన్, పేదలను సంపన్నులు చేయడానికి ప్రత్యేక పథక రూపక ల్పన గురించి ప్రజ లకు వివరించారు. ప్రతి యూనిట్, క్లస్టర్, బూత్ ఇన్‌చార్జ్‌లు, ప్రతి మూడు గంటల సమయం వెచ్చించి పథకాలను ప్రజల్లోకి తీసుకె ళ్లాలన్నారు. కార్యక్ర మంలో నబేష్ చౌదరి, చేపల హరి, బంగి నాగ, ముక్తియార్, గుర్రం నాగ భూషణం, గోపాల్‌గౌడ్, బోయపాటి బాలపన్న, జేయం బాషా, డాక్టర్ లక్ష్మి ప్రసాద్, చెరుకు తోట పవన్, చిరోళ్ల రామాంజి నేయులు, శిరిసాల రాం బా బు, రామానాయుడు, కుమార్, మురళీ, గంగవరం అంజి, తెలుగు మహి ళలు బుల్లె శివబాల, జానకీ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలోని దృశ్యాలు

ఘనంగా ముగిసిన అఖిలభారత సహకార వారోత్సవాల వేడుకలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త

అఖిలభారత 70వ సహకార వారోత్సవాలు సోమవారం ఘనంగా ముగి శాయి. రాయలసీమ సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అనంతపురం సహకార అధికారి ప్రభాకర్‌రెడ్డి, అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు జనరల్ మేనేజర్ సురేఖరాణి, విశ్రాంత సిఇఒ నరసిం హారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార వి ద్య, శిక్షణ ఏర్పాటు చేయ డానికి రాష్ట్ర సహకార యూనియన్ జాతీయ సహ కార యూనియన్లు సహకార రంగంలో ఉన్న సభ్యులకు పాలక వర్గం సభ్య లకు అనేక శిక్షణా కార్యక్ర మాలు ఏర్పాటు చేస్తున్నామని ఈ అవకాశ ాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సహకార విద్య శిక్షణ ఏర్పాటు కొరకు సహకార మంత్రిత్వశాఖ యొక్క కొత్త కార్యక్రమాల నేపథ్యంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జాతీయ సహకార రీసోర్స్ సెంటర్, జాతీయ సహకార యూనియన్ ఆధ్వర్యంలో సహకార సంఘాల అభివృద్ధికి సహకార అభివృద్ధి యొక్క ఇతర రంగాల వంటి విభిన్న విషయాలపై వివిధ ఉ ్ యోగకరమైన శిక్షణ నమూనాలను తయారు చేస్తుందని వీటిని సద్వినియోగ ం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా సహకార యూనివర్సిటీని ఏర్పాటు చేయడా నికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోం దన్నారు. రానున్న రోజుల్లో సహకార వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తుందని అందుకు సహకార విద్య, శిక్షణ చాలా ఉపయోగకరంగా వుం టుంద న్నారు. సహకార సంఘాలు లాభాల బాటలో పయనించడానికి సహ కార శాఖ సిబ్బందికి సహకార సంఘాల పాలకవర్గం సిబ్బందికి తరుచూ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ వాటి నిర్వహణ కొరకు తగిన నైపుణ్య తకు శిక్షణ కార్ య్రక్రమాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ఆధ్వ ర్యంలో శిక్షణ కేంద్రంలో ఏర్పాట్లు చేస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వృతి నైపుణ్యా న్ని పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉన ్నదన్నారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో సహకార శిక్షణకు సహకార వారోత్సవాలను జయ ప్రదంగా నిర్వ హించినం దుకు ఆయా సబ్ డివిజనల్ సహకార అధికారులను జిల్లా సహ కార అధికారి చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేం ద్రం అధ్యాప కులు మేథిని, నాగవేణి, అనంతపురం సబ్ డివిజనల్ సహకార అధికారి బాలగంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా సహకార అధికారి ప్రభాకర్‌రెడ్డి

రేషన్‌షాపులపై విజిలెన్స్ అధికారుల దాడులు

అనంతపురం, నవంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం ప్రాంతీ య నిఘా, అమలు అధికారి మునిరామయ్య ఆదేశాల మేరకు ఈ నెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలోని పలు రేష న్‌షాపుల్లో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. తాడి పత్రి ఎంఎల్ఎస్ పాయింట్‌ను విజిలెన్స్, సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో విధులు నిర్వహించాల్సిన ఎంఎల్ ఎస్ ఇన్‌ఛార్జు అందుబాటు లో లేరు. జాయింట్ కలెక్టరు ఆదేశాల మేరకు సివిల్ సప్లు అధికారులు, మధ్య వర్తుల సమక్షంలో గోడౌన్‌ను తెరచి అక్కడ వున్న భౌతిక నిలువలతో పుస్తక విలువలను పరిశీలించారు. బియ్యం, చక్కెర, ఆటా, కందిబెడలు, రాగులు వగైరా స్టానికుల వ్యత్యాసాలను గుర్తించారు. వాటి విలువ దాదాపు రూ. 2.79 కోట్ల రూపాయలు ఉంటుంది. మధ్యవర్తుల సమక్షంలో గోడౌన్‌ను సీజ్ చేసి తదుపరి చర్య కోసం తహశీల్దార్ తాడిపత్రి వారికి అప్పగించారు. తదుపరి చర్య నిమిత్తం ప్రభుత్వానికి నివేదికలు కూడా పంపుతారు. తనిఖీ లో సిఐ ఎం.రామారావు, ఎస్ఐలు పి.శేషగిరి, జయపాల్‌రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పాపును తనికీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

తెప్పోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

శింగనమల, నవంబర్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆత్మారా మ స్వామి, శ్రీదేవి భూదేవి గోలు కొండ వెంకట రమణ స్వామి తెప్పోత్స వం ఈ నెల 24వ తేది శుక్ర వారం అంగరంగ వైభవంగా నిర్వ హనకు ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతి దంపతుల ఆధ్వర్య ంలో ఏర్పాట్లు ముమ్మరంగా జరు గుతున్నాయి. ఈసందర్భంగా సోమవారం చెరువు కట్టపై భక్తులకు ఆటంకం లేకుండా భక్తులకు కంపల తొలగింపు కార్యక్రమం, చదును కార్యక్రమాలు చేపట్టారు.

జేసిబితో కంపలు తొలగిస్తున్న దృశ్యం

చంద్రబాబుకు రెగ్యులర్‌బెయిల్ రావడం హర్షనీయం
- మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్

శింగనమల, నవంబర్ 20 ప్రభాతవార్త

స్కిల్ డె వలప్‌మెంట్ కేసులో మద్యంతర బెయిల్ మీద ఉన్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయు డుకు సోమవారం హైకోర్టు పూర్తి స్థాయి బెయిల్ మంజూరు చేయడం హర్షనీయమని మాజీ మార్కె ట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్ హర్షం వ్యక్తం చేశారు. ఐదు కోట్ల తెలుగు ప్రజలు చేస్తున్న న్యాయ పోరాటానికి న్యాయం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా అన్ని కేసుల నుంచి మచ్చలేని చంద్రుడిగా నిరూపించుకుంటారని ఆయన తెలిపారు.

మాసుల్ చంద్రమోహన్

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విద్యార్థులకు బహుమతులు అంబిస్తున్న దృశ్యం

విద్యార్థులతో డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి పద్మ ప్రియ

శింగనమల, నవంబర్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గత వారం రోజులుగా నిర్వహిస్తు న్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి డిప్యూటీ ఎడ్యుకేషన్ అధికారి పద్మప్రియ,

04ATP20_04ATP20.qxd 20-11-2023 PM 10:56 Page 1

అభివృద్ధిని జీర్ణించుకోలేక అనవసర ఆరోపణలు

- నియోజకవర్గ వ్యాప్తంగా రహదారుల నిర్మాణం
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే డా.పివి.సిద్ధారెడ్డి

కదిరి, నవంబర్ 20 ప్రభాతవార్త

నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే డా.పివి.సిద్ధారెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. వైకాపా అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి ఆశీస్సులతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అందులోభాగంగా 230 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామని త్వరలోనే పనులు పూర్తి అవుతా యన్నారు. కాలేజ్ సర్కిల్ నుంచి చావిడి వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టా మని, మున్సిపాలిటీలో నాలుగు అర్బన్ హెల్త్ సెంటర్లు, 18 కోట్ల రూపా యలతో స్థానిక ఏరియా ఆసుపత్రి భవనాన్ని నిర్మించుకుంటున్నామని త్వ రలో పనులు పూర్తి అవుతాయన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే పలు అభి వృద్ధి కార్యక్రమాలు చేపట్టినా జీర్ణించుకోలేని తెలుగుదేశం పార్టీ నాయకులు ఇష్టాను సారంగా విమర్శలు చేయడం తగదన్నారు వంద కోట్ల నిధులతో 150 గ్రామాలకుపైగా తారు రోడ్లు, సిమెంట్ అప్రోచ్ రోడ్లు నిర్మించామ న్నా రు. సచివాలయ పరిధిలో నూతన భవనాలను చేపట్టిన ఘనత వైకాపాకే దక్కుతుందన్నారు. తలుపుల నంబుల పూలకుంటలో ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాలు శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని నూతన భవనాలను నిర్మించి ప్రారంభించామని గుర్తు చేశారు. గడపగడపకు మన ప్ర భుత్వ కార్యక్రమంలో సచివా లయాల పరిధిలో ప్రతి ఇంటిని సంఒ దర్శించామని ఆ గ్రామ ంలో అభివృద్ధి పనులకు సమ స్యల పరిష్కారం కొరకు 20 లక్షల రూపాయలతో పనులు చేపట్టా మని గుర్తు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్ధారెడ్డి

చేశారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాల, వైద్యశాలల రూ పురేఖలు మార్చేశామన్నారు. 30 సంవత్సరాల్లో జరగని అభివృద్ధిని వైకాపా ప్రభుత్వంలో చేసి చూపించామన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అభివృద్ధిని విస్మరించి అవినీతి అక్రమా లకు పాల్పడ్డారని ఆరోపించారు. శ్రీమత్ఖాద్రి లక్ష్మినరసింహస్వామి దేవస్థా నం కోనేరు పనులు త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొ స్తామ న్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా నియోజకవర్గంలో ప్రతి చెరువుకు నీరు అందిం చామని ఆ కార్యక్రమంలో భాగంగా తలుపుల నంబుల పూలకుంట చెరువు లకు నీరు అందించే కార్యక్రమం చేపడుతున్నామని మిగిలిన పనులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. అనవసరమైన ఆరోపణలు మాని నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు డిప్యూటీ డీఈఓలు నియామకం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో ఇద్దరు డిప్యూటీ డీఈఒ (ఎఫ్ఎసి)లను నియమిస్తూ విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం డిప్యూటీ డీఈఒగా పని చేస్తున్న శ్రీ సత్యసాయి జిల్లా చిల మత్తూరు ఎంఈఒ-1 పద్మప్రియను రిలీవ్ చేస్తూ ఆ స్థానంలో విడపన కల్లు ఎంఈఒ-1 శ్రీనివాసరావును నియమించారు. అలాగే గుత్తి డిప్యూటీ డీఈ ఓగా పనిచేస్తున్న నంద్యాల జిల్లా సిరివెళ్ల ఎంఈఒ-శంకర్ ప్రసాద్‌ను రిలీవ్ చేస్తూ ఆస్థానంలో పెద్దపప్పూరు ఎంఈఒ-1 శ్రీదేవిని నియమిస్తూ విద్యాశాఖ కమిషనర్ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఇద్దరు డిప్యూటీ డీఈఒలు మమ్మల్ని రిలీవ్ చేయాలని ఇదివరకే పలుమార్లు ఉన్నతాధికారులకు అర్జీలు పెట్టుకో వడం జరిగింది. అందులో భాగంగా వారిద్దరిని రిలీవ్ చేయడం జరిగింది. ప్రస్తుతము పని చేస్తున్న డిప్యూటీ డీఈఒలను డీఈఒ వి.నాగరాజు సోమ వారం రిలీవ్ చేయడం జరిగిం ది. దాదాపు ఒకటిన్నర సంవత్సరం భాగా పని చేశా రని ఇద్దరు డిప్యూటీ డీఈఒ లను డిఇఒ అభినం దించా రు. ఏడాదిన్నర పాటు తమ కు సహకరించిన ప్రతి ఒక్క రికి డిప్యూటీ డీఈఒలు కృ తజ్ఞతలు తె లియజేశారు. నూతన డిప్యూటీ డీఈఒలు రెండు, మూడు రోజుల్లో బాధ్యతలు స్వీకరించా నున్నారు.

గుత్తి డిప్యూటీ డీఈఓ శ్రీదేవి

అనంతపురం డిప్యూటీ డీఈఓ శ్రీనివాసరావు

సత్యసాయికి సంగీత నీరాజనం

ప్రశాంతి నిలయంలో సంగీత కచేరి దృశ్యమాలిక

పుట్టపర్తిరూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త

కలియుగ ప్రేమావతారి భగవాన్ సత్యసాయి బాబాకు రాజేష్ వేద్య సంగీత విధ్వాంసుల బృందం సంగీత నారాజనం అర్పించింది. సత్య సాయి బాబా 98వ జయంతి ఉత్సవాలలో భాగంగా సాయికుల్వంత్ సభా మండపంలో ఏర్పాటుచేసిన సంగీత విభావరి నందు రాజేష్‌వేద్య మరియు అతని సహచర సంగీత విధ్వాంసుల బృందం పాశ్చత్య సంగీతానికి, శాస్త్రీయ సంగీతానికి మధ్య పోరులా గానకచేరి సాగించారు. ఈ సంగీతసాగరాన్ని తిలకించిన భక్తులు పరవశులయ్యారు. ప్రత్యేకించి వీణా వాయిద్యం వాయించిన తీరు భక్తులను ప్రత్యేకించి ఆకట్టుకుంది. సాయి విద్యార్థులు భక్తిగీతాలు ఆలపిస్తుండగా, రాజేష్ వేద్య సంగీత బృందాన్ని ట్రస్టు వర్గాలు సత్కరించాయి.

రాజకీయాలకు, కులాలకు, మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప, నవంబర్ 20 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని సీర్పి గ్రామంలో రాజకీయాలకు, కులా లకు, మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించామని, ఇదే తమ పారదర్శక పాలనకు నిదర్శనమని ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి సీర్పి గ్రామంలో సో మవారం సాయంత్రం జరిగిన సమావేశంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో వైఎస్ఆర్ సిపి నాయ కులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల అధికారులు, సచివా లయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులతో కలిసి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర అభి వృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏం చేశారని, ప్రజలకు వివ రంగా చెప్పడానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి జగనన్నతో ప్రజలు జీవితాలతో సాధికారతతోనే సాధ్యమని అన్నారు. కులాలు, మతాలు, రాజకీ యాలు చూ డకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామ న్నారు. తెలుగుదేశం పార్టీ పట్టున్న సీర్పి గ్రామంలో సైతం ముఖ్యమంత్రి జగన్ పాలన గొప్పద నాన్ని చూపించామన్నారు. ఈ గ్రామంలో వివిధ సంక్షేమం, అభివృద్ధికి రూ.42 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. మరోసారి సీఎం జగన్ అయితే

జెండా ఎగురవేస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి

సభలో మాట్లాడుతున్న విశ్వేశ్వర్‌రెడ్డి

ఇప్పుడున్న సంక్షేమ పథకాలు కొన సాగుతాయన్నారు. సీర్పి గ్రామంలో చెరువుకు నాలుగోసారి కూడా నీటిని అందజేసిన ఘనత వైఎస్ఆర్‌సిపికి దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, జడ్పిటిసి మ మత త్రిలోక్‌నాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ మచ్చన్న, సహకార సంఘం అధ్య క్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, బోయ కార్పొరేషన్ డైరెక్టర్ రామాం జినే యులు, హనుమంతరాయుడు, కరుణాకర్, తిమ్మారెడ్డి, సర్పంచు ఉమాపతి, ఎంపిటిసి దాక్షాయిని, ఆ గ్రామానికి చెందిన వైకాపా నాయకులు అశోక్, గోపాల్, బాబు, దాసు, శేఖర్, కార్యకర్తలు, మండల అ ధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జె.సి కుటుంబంతోనే తాడిపత్రి అభివృద్ధి చెందింది

- జె.సి ప్రభాకర్‌రెడ్డి, జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 20 ప్రభాతవార్త

పట్టణంలోని జె.సి నివాసంలో సోమవారం తాడిపత్రి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్ య్రకర్తలతో ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జె.సి అశ్మిత్‌రెడ్డి మాట్లాడుతూ జె.సి కుటుంబంతోనే తాడిపత్రి అభివృద్ధి చెందిం దన్నారు. రాష్ట్రంలో ఎవరిని అడిగినా తాడిపత్రి అంటే తెలుసా అనగానే అందులో నుండి వచ్చే సమాధానం జె.సి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రినా అని అంటారని అంతలా మనం తాడిపత్రిని అభివృద్ధి చేశామన్నారు. తాడిపత్రి మున్సిపాలిటీలో చేపట్టిన నిర్మాణాలు జె.సి ప్రభాకర్‌రెడ్డి హయాంలో చేపట్టినవని ప్రతి ఒక్క జె.సి అభిమాని, టిడిపి కార్యకర్త ఇంటింటికి వెళ్లి జె.సి కుటుంబం చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికి తెలపాన్నారు. మనం చేసిన అభివృద్ధిని చెప్పుకు ంటే చాలన్నారు. చాగల్లు డ్యాం మొదలుకుని చెరువుల వరకు ఇదే కదా

మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

అభివృద్ధి అంటే రైతులకు నీళ్లు ఇవ్వడంతో పాటు రోడ్ల నిర్మాణంతో పాటు పేదవారికి ఇళ్లు కట్టించడంలో మన హయాంలో ఎవరికి తక్కువ చేయలేదన్నారు. వీటిని ప్రజలకు తెలియ చేయాలన్నారు. మనం చేసిన అభివృద్ధిని ప్రజలు చెప్పుకుంటే చాలు అంటూ జె.సి ప్రభాకర్‌రెడ్డి కార్యకర్తలకు తెలియచేశారు. ఈ కార ్యక్రమంలో జె.సి అభిమానులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

నాడు పండ్లతోటలకు ప్రోత్సాహకాలు.. నేడు అరకొర రాయితీలు - కాలవ సెల్ఫీ ఛాలెంజ్

రాయదుర్గం, నవంబర్ 20 ప్రభాతవార్త:

అనావృష్టికి నెలవైన అనంతపురం జిల్లాను హార్టీకల్చర్‌హబ్‌గా మార్చాలనే దృఢ నిశ్చయంతో పెద్ద ఎత్తున పండ్ల తోటల పెంపకాన్ని గతంలో తెలు గుదేశం ప్రభుత్వం ప్రోత్సహించిందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెం జీలో భాగంగా కణేకల్లు క్రాస్‌లో టిడిపి హయాంలో డ్రిప్ ఏర్పాటు చేసిన ద్రాక్షతోటలో సోమవారం ఆయన 32వ సెల్ఫీ విడియోను విడుదల చేశారు. 2014-19 మధ్యలో నారా చంద్రబాబునాయుడు 90 శాతం రాయితీ కింద రైతులకు డ్రిప్ పరికరాలు మంజూరు చేశారన్నారు. ఒక్కో రైతు కుటుంబానికి రూ.5లక్షల వరకు ప్రభుత్వ రాయితీ అందింద న్నారు. ద్రాక్ష, చీని, బొప్పాయి, దానిమ్మ తదితర పండ్ల తోటలకు సబ్సిడి అందిం చామన్నారు. ద్రాక్షకు పందిరి వేయడానికి హెక్టారుకు రూ.2.60 లక్షల సబ్సిడి కింద టిడిపి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించిందన్నారు. రైతుకు అడుగడుగునా సహాయం అందించాలని, ఏ రైతు పండ్ల తోటల పెంపకంలో ఇబ్బందులు పడకూడదని బ్యాంక్ రుణాలతో పాటు ప్రభుత్వ సబ్సిడిలు అందిం చామన్నారు. లబ్దిదారుడి నామమాత్రపు వాటాతో పండ్ల తోటలను అభివృద్ధి చేశామన్నారు. తెలుగుదేశం ప్ర భుత్వ హయాంలో రాయదుర్గం నియోజక వర్గంలో 5,250 మ ంది రైతులకు రూ.45కోట్లు డ్రిప్ సబ్సిడి అందించామని తెలిపారు. ప్యాక్ హౌస్, పంది ళ్లకు కూడా మరో రూ.8కోట్ల వరకు ఉద్యా నవన రైతులకు అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నాలగున్నరేళ్ల వైసీపీ పాలనలో ఎంతమంది రైతులకు సబ్సిడి కింత డ్రిప్ పరికరాలు అం దించా రో చెప్పాలని ఎమ్మెల్యే కాపును నిలదీశారు. ఎన్ని ఎకరాల్లో పండ్ల తోటలను విస్తరించారో చెప్పాలని, తెలుగుదేశం హయాంలో జిల్లాలో పండిం చిన పండ్లను ఢిల్లీ నగరానికి ఎగుమ తి చేశామని తెలిపారు. కేంద్ర ప్రభు త్వం ఇస్తున్న సబ్సిడిని కూడా ఉపయోగించలేని దయ నీయ స్థితిలో వైసీపీ ప్రభుత్వం ఎందుకు ఉందో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

పండ్ల తోటల వద్ద సెల్ఫీ తిగుతున్న మాజీ మంత్రి కాలవ

నూతన ప్రభుత్వ భవనాలను ప్రారంభించడానికి మంత్రికి ఆహ్వానం

మంత్రిని ప్రభుత్వ భనాలను ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్న దృశ్యం

కూడేరు, నవంబర్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రం సమీపంలోని పి.నారాయణపురం గ్రామపంచాయితీలోని సబ్ స్టేషన్, గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం వైఎస్ఆర్ హెల్త్‌క్లీనిక్ ప్రారంభోత్సవానికి జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్‌ని ఆహ్వాని ంచినట్లు మండల ఎంపిపి నారాయణరెడ్డి, జడ్పిటిసి భర్త అశ్విని హరీష్, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్‌బైరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భర్త కరుట్ల పల్లి శంకరయ్య, నారాయణపురం హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

అధికారులతో ప్రిన్సిపాల్ సెక్రెటరీ వీడియో కాన్ఫరెన్స్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త

ఏపి రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ సోమవారం సాయంత్రం అందరి ఆర్జెడిలు, అన్ని జిల్లా డీఈఒలు, డిప్యూటీ డీఈఒలు, ఎంఈఒలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సెక్రెటరీ మాట్లాడుతూ.. ఈ నెల 27 నుంచి ఎస్ఏ-1 పరీక్షలు జరుగుతాయని, అందువలన అప్పటిలోపు ఏమైనా సిలబస్ పెండింగ్ ఉంటే ఆలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా పరీక్షల్లో బ్లైజూస్ ట్యాబ్‌లలో ఉన్న ప్రశ్నలే ఎక్కువ శాతం వస్తాయని, అందువల్ల విద్యార్థులు అంతా ట్యాబులను బాగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా స్మార్ట్ టీవీలు, ఐఎఫ్‌పి ప్యానల్స్‌ను కూడా కచ్చితంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వీటితోపాటు మరిన్ని అంశాలపై మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఈఒ వి.నాగరాజు, డిప్యూటీ డీఈఒలు, ఎంఈఒలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, నవంబర్ 20 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని రాజకీయాలకు అతీత ంగా ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నా రు. పట్టణంలోని 15,16వార్డుల్లో సోమవారం మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చైర్మన్ వరలక్ష్మి యాదవ్, గుంతకల్లు వైస్‌చైర్మన్ నైరుతిరెడ్డి, జిల్లా కబడ్డీ అసోసి యేషన్ అధ్యక్షులు మంజునా థ్‌రెడ్డి లతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొ న్నా రు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తు న్న పథకాలపై ఆరా తీశారు. మరోదఫా జగన్ ప్రభు త్వాన్ని ఆశీర్వ దించా లని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఆదేవిధంగా బసినేపల్లికి చెందిన వైసిపి కార్యకర్త రంగనాయకులు మృతి చెందగా అతని కుటుంబానికి లక్ష రూపాయల చెక్కు అందచేశారు. అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఆదిల క్ష్మమ్మకు 5 వేలు, సుబ్బమ్మ, లక్ష్మినారాయణ, నారాయణలకు 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సి

అభివృద్ధి పనులు వివరిస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

లక్ష రూపాయల చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే

పల్ కమీషనర్ శ్రీనివాసులు, వైకాపా కన్వీనర్ హుసేన్‌పీరా, కౌన్సిలర్లు అంజల, నరేష్, నజీర్, ఖాజాఖాన్, వెంకటసుబ్బయ్య, వరదరా జులు, జిల్లా నాయకులు రాజ్‌కు మార్‌రె డ్డి, క్రషర్ మధుసూదన్‌రెడ్డి, పివి రంగారెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, రమే ష్‌రెడ్డి, డిష్ అన్వర్, బేడల వెంకటరాముడు, జీపు రమణ, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి తలారి రంగయ్య

అనంతపురం, నవంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో

బెంగుళూరులో నిర్వహించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంకు ఎండి కె.సత్య నారాయణ రాజుతో మాట్లాడారు.

ఉద్యోగులు నిబద్ధతతో పని చేయండి

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ,

నవంబర్ 20 ప్రభాతవార్త

ఉద్యోగులు నిబద్ధతతో పని చేసి తమ వద్దకు వచ్చే ఫైళ్లను క్లియర్ చేయా లని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఆదేశించారు. జిల్లా పరిషత్ కార్యా లయంలోని పలు విభాగాలను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయా సెక్షన్లలో ఉద్యోగు ల పనితీరును పరిశీలించారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని కార్యాలయ పనివే ళల్లో అందుబా టులో ఉండాలని సూచిం చారు. ఎప్పటికప్పుడు ఫైళ్లను క్లియర్ చేయాలని పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా పలు సెక్షన్ల ఇన్‌చార్జ్‌ల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

స్పందన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

గాండ్లపెంట,నవంబర్ 20,ప్రభాతవార్త: గాండ్లపేంట మండల స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివీ.సిద్ధారెడ్డి పాల్గొన్నారు.స్పందనకు హాజరైన ప్రజల యేక్క సమస్యలను ఎమ్మెల్యే నేరుగా తెలుసుకున్నారు .ప్రజల యేక్క సమస్యలను తెలుసుకోని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు.రెవెన్యూ పరమైన సమస్యలు ఎక్కువ స్థాయిలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి ప్రజల సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.ఒకే పంచాయతీకి సంబ ంధించిన రెవెన్యూ సమస్యలు ఎక్కువ రావడంతో ఆ పంచాయతీ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్‌ను మందలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతి నిధులు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఏపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం

- గజ్జల రవీంద్రరెడ్డి,మండల కన్వీనర్

గాండ్లపెంట,

నవంబర్ 20,ప్రభాతవార్త: గాం డ్లపెంట మండలంలోని కురు మామి డి సచివాలయం (రెక్కమాను) నందు ఏపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పివీ సిద్ధారెడ్డి ముఖ్య అతిథి లుగా

ఎమ్మెల్యే పివి పిద్ధారెడ్డి

పోలీసు గ్రీవెన్స్‌డేలో 175 పిటీషన్లు

గ్రీవెన్స్‌డేలో పిటీషనరుతో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసాదరెడ్డి

అనంతపురం, నవంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం పోలీసు కార్యాలయంలో ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో 175 పిటీషన్లు వచ్చాయి. జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ప్రతి పిటీషనరుతో డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి మాట్లాడారు. ఏవై న సమస్యలు ఉంటే జిల్లా పోలీసు స్పందన విభాగం 9392926803 నెంబ రుకు తెలియజేయాలని కోరారు.

యాడికిలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

అనంతపురం, నవంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి

యాడికి మండలంలో విజిలెన్స్ అధికారులు సోమవారం తని ఖీలు చేపట్టారు. మండలం లోని ప్రధాన రహదారి వద్ద రెవెన్యూ అధికా రులతో కలిసి విజిలెన్స్ సిఐ వెంకటరమణ, ఏవో వాసుప్రకాష్‌లు తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలలో అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యం 17. 40 క్వింటాళ్లను స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని తరలిస్తున్న వాహ నాన్ని సీజ్ చేశారు. చట్టపరమైన చర్యల కోసం ఎంఆర్ఐ అధికారులకు అప్పగి ంచారు. బాధ్యులపై పోలీ సుస్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు.

వివిధ శుభకార్యాలయాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాపు



పూజా కార్యక్ర మాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాపు

బొమ్మనహాళ్, నవంబర్ 20 ప్రభాతవార్త:

మండలంలో వివిధ శుభకా ర్యాలయాల్లో సోమవారం ప్రభు త్వ విప్, రాయదుర్గం శాసన స భ్యులు కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. మండల పరిధి లో ని ఉంతకల్లు గ్రామానికి చెంది న వైసీపీ నాయకుడు లక్ష్మీరెడ్డి కుమారుడు ఏ.జగదీ ష్‌రెడ్డి, నం దిని వివాహ రిసెప్షన్‌కు హాజరై నూతన వధూవ రులను ఆశీర్వది ంచారు. అక్కడే సత్యనారాయణ స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి పద్మ చంద్రశేఖర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.